# సెహగల్ పౌండేషన్ ఆధ్వర్యంలో కోడూరు ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులు

**చిలమత్తూరు, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక) :** చిలమత్తూరు మండలం కోడూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సెహగల్ పౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కార్యక్రమ పనులు నిర్వహిస్తున్నట్లు సెహగల్ పౌండేషన్ సిబ్బంది అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ కుమార్ కశ్వన్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెహగల్ పౌండేషన్ ఒక స్వచ్ఛంద సంస్థ. దీనిని సురిందర్ మోహన్ సెహగల్ 1999లో స్థాపించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు పలు రాష్ట్రాలు హర్యానా, రాజస్థాన్, బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మొదలగు రాష్ట్రాల్లో సెహగల్ పౌండేషన్ ఆధ్వర్యంలో పలు చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. ఇందులో భాగంగా నీటి నిర్వహణ, ప్రజల దాహార్తి తీర్చడం కొరకు ప్రజలు నీటికి ఇబ్బంది పడకుండా ఉచితముగా బోర్లు, బావులు వేయించి నీటి సౌకర్యం కల్పించడం, వ్యవసాయ రైతులకు డ్రిప్ ఇరిగేషన్, నీటి నిర్వహణ, వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే అనుబంధ పనులు, చెక్ డ్యాంలు, స్కూలు అభివృద్ధి పనులు మొదలగు అభివృద్ధి పనులు చేపట్టి నూరు శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలను, స్కూళ్లను అభివృద్ధి చేయడమే సెహగల్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యమని అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ కుమార్ కస్వన్ తెలిపారు. కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రీ ఓపెన్ చేసే సమయానికి అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులు పూర్తిచేసి పాఠశాల యాజమాన్యంకు అప్పచెప్తామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం లీడర్ కొట్టి వేమనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలుచోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గతంలో చిలమత్తూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూడా అభివృద్ధి చేసి నూతనంగా భవనాలు నిర్మించి పాఠశాలను సరికొత్త పాఠశాలగా అభివృద్ధి చేయడం జరిగింది. అందులో భాగంగా కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అభివృద్ధి పనులు చేపట్టుటకు శ్రీకారం చుట్టి పనులు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు మాట్లాడుతూ సెహగల్ ఫౌండేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ కుమార్ కస్వాన్ సూచనల మేరకు కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుట కొరకు సెహగల్ ఫౌండేషన్ వారు సుమారు నలభై లక్షలు రూపాయలు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

పాఠశాల నందు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వర్షపు నీటిని శుద్ధి చేసే మిషన్, నాచురల్ వాటర్ ఫిల్టర్స్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నీటి నిర్వహణ వర్క్స్, తరగతి గదుల్లో విద్యార్థులకు 200 బెంచీ లు, గ్రౌండ్‌లో కూర్చోడానికి సిమెంట్ కుర్చీలు, గ్రానైట్ పనులు, కారిడార్ గ్రానైట్ పనులు, తర గతి గదుల్లోకి కోతులు రాకుండా కోతులు నుండి సంరక్షణ కొరకు మెస్ ఏర్పాటు, ఫుట్ పాత్ నిర్మాణ పనులు, మరుగుదొడ్ల మరమ్మతులు, తర గతి గదుల కు కూలింగ్ స్టీల్ రేకులు, విద్యార్థుల సౌకర్యార్థం కొరకు తాగునీరు బేసిన్, 8 వరుసల బాండు రాయితో బేస్ పాయా నిర్మించి ప్రహరీ గోడ నిర్మాణం పనులు మొదలగు పనులన్నీ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ కుమార్ కశ్వాన్, ప్రోగ్రాం ఆఫీసర్ కొట్టి వేమ నారాయణ, పిఎంసి చైర్మన్ అశ్వత్థరెడ్డి సహాయ సహకారాలతో 80 శాతం పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన 20 శాతం ఆగస్టు నెలాఖరులో పూర్తిచేస్తామని ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు తెలియజేశారు. బెల్దార్లు, కూలీలు కూడా మాకు సహకరించి శరవేగంగా ఎంతో చురుకుగా పని చేస్తున్నారని నాగరాజు పేర్కొన్నారు.

సోమవారం 10 ఆగస్టు 2020 ఆంధ్రపత్రిక

**Development works in High School of Kodur by Sehgal Foundation**

**Chilamattur, August 9 ( Andhra Patrika**): Pawan Kumar Kasvan, Asst Engineer of Sehgal Foundation has said that development activities are going on in High School of Kodur village of Chilamattur mandal by Sehgal Foundation. In this connection, Pawan Kumar Kasvan said that Sehgal Foundation is an NGO established by Surinder Mohan Sehgal in 1999. He said , Still then various development activities has been done in various states of Haryana, Rajastan, Bihar, Andhra Pradesh, Telangana, Karnataka, Maharastra, Uttara Pradesh. As part of development activities, to solve the drinking water problem bores were drill down on free of cost and wells were digged to give water facility, Drip irrigation facility to farmers, Agriculture related activities, Check Dams, Renovation of schools etc were done hundred percent. Pawan Kumar Kasvan, Asst Engineer said Rural Development, Development of Schools are the key development activities of the Sehgal Foundation. He said, by the time of reopen of the ZP high School of Kodur will be handover the school to the management. In this connection, Kotte Vemanarayana said that, earlier we have developed the Zilla Parishat High School in Chailamattur. We have developed it as new school. As part of the development of schools, recently we have started activities in ZPHS, Kodur. Nagaraju, Field Assistant said that, Sehgal Foundation has allotted 40 Lakhs for the development of ZPHS, High School. Pawan Kumar Kasvan, Asst Engineer said that so far 80 percent of works were completed like, Bio sand filter, RWH, 200 benches to students, Cement benches in the ground to sit, Granite works, Granite in the corridor, safety fencing to avoid monkeys into the school, foot path works, cooling steel sheets upon the school, Repair of Toilets, , Compound wall, drinking water basin etc were done with help of Pawan Kumar Kasvan, Asst Engineer ., Vemanarayana, Programme Officer, Ashwathama reddy, Chairman of PMC. Nagaraju, Field Assistant said that remaining 20 percent of works will be done in the month of August. Masans, Labour are cooperating us to complete the works fastly.